క్లుప్తంగా

17 నుంచి సామాజిక తనిఖీ గ్రామసభలు



పెనుగంచిప్రోలు: ఈనెల 17నుంచి 30వ తేదీ వరకు మండలంలో సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎస్ఆర్పీ సింహాద్రి తెలిపారు. మండలంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022–23 ఏడాదికి గాను మండలంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు, పాఠశాలలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ పనులపై సామాజిక తనిఖీ ఆడిటింగ్ జరుగుతుందని వివరించారు. తొలుత ఆయా పనులను తనిఖీ చేసి, అనంతరం గ్రామసభలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, ఎంపీడీవో హర్షసాయి, ఏపీఓ తిరుపతయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో జగనన్న పాలన



పెనుగంచిప్రోలు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంబేడ్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. అలాగే సీఎం జగనన్న తనపాలనలో రాజకీయంగా ఎదిగేందుకు ప్రతి వర్గానికి ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. అంబేడ్కర్‌ను నిత్యం స్మరించుకునేలా ఆయన 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయటం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఎంపీడీవో హర్షసాయి, ఏపీవో తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు అనాసాగరంలో జగనన్న సురక్ష వైద్యశిబిరం

నందిగామ: పట్టణ శివారు అనాసాగరంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో సచివాలయ పరిధిలోని ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఓపెన్ డిగ్రీ కోర్సుల్లో చేరండి

నందిగామ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోఆర్డినేటర్ ఏలూరి పిచ్చేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 18 ఏళ్లు నిండి ఉండి ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ రెండేళ్ల డిప్లమో కోర్సు పూర్తిచేసిన వారు ఈ డిగ్రీ కోర్సులకు అర్హులని తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరాలనుకునేవారు ఈనెల 31వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు సెల్‌నంబరు 73829 29685 ద్వారా సంప్రదించవచ్చని సూచించారు.

చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులు మృతి

వీరులపాడు: ప్రమాదవశాత్తూ కోళ్లఫారం నుంచి కింద పడి తీవ్రంగా గాయపడి విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని జుజ్జూరు గ్రామానికి చెందిన ఏలూరు చిన్నబ్బాయి (24) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 29న చట్టన్నవరం గ్రామంలో కోళ్లఫారం షెడ్డుపై నుంచి ప్రమాదవశాత్తూ కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో హుటాహుటిన విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అతను మంగళవారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహాలక్ష్ముడు తెలిపారు.

నందిగామ మండలంలో...

నందిగామ: గడ్డిమందు తాగిన ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. పోలీసు ఇన్‌స్పెక్టర్ హనీష్ తెలిపిన సమాచారం మేరకు..మండలంలోని అడవిరావులపాడు గ్రామానికి చెందిన వేల్పుల మురళీకృష్ణ(23) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ సోమవారం గడ్డిమందు తాగాడు. వెంటనే గమనించిన బంధువులు అతన్ని నందిగామ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అనంతరం విజయవాడకు తరలించగా, చికిత్సపొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లింగాలపాడులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని లింగాలపాడులో మంగళవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఆపార్టీ నాయకులు సూచించినవారికి మాత్రమే పథకాలను అందించేవారని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మాత్రం అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. సీఎం జగనన్న సంక్షేమ పథకాల నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాకు జమ చేస్తూ అవినీతికి తావులేని పారదర్శక పాలన అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో మద్దతు పలికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లినేని శ్రీనివాసరావు, పారుపల్లి హరిబాబు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, సూరా కృష్ణ, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతీ సమస్యను పరిష్కరిస్తా...



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామ టౌన్):గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమదృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం ముప్పాళ్లలో గడపగడపకు మన భుత్వం కార్యక్రమం దృష్టికి వచ్చిన సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో మంగళవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం ఒక్కో సచివాలయానికి సీఎం జగనన్న ప్రభుత్వం రూ. 20లక్షల నిధులు కేటాయించినట్లు చెప్పారు. గ్రామస్తులకు అవసరమైన మౌలికవసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి, నాయకులు రాయల జానకిరామయ్య, నల్లాని సాయి, బండారుపల్లి కపిల్, నల్లాని అయ్యన్న, నెలకుదిటి శివనాగేశ్వరరావు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు



బోదవాడలో మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కోటేరు లక్ష్మి, సర్పంచి సంధ్య, సుజాత



మోగులూరులో మెడికల్ కిట్‌ను అందజేస్తున్న వైస్ ఎంపీపీ మల్లికార్జునరావు

ఎంపీపీ కోటేరు లక్ష్మి

బోదవాడ(వీరులపాడు): నిరుపేదలకు కార్పొరేట్ వైద్యసేవలందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని ఎంపీపీ కోటేరు లక్ష్మి తెలిపారు. మండలంలోని బోదవాడ గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన విద్య, వైద్య సేవలందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషిచేస్తున్నారని కొనియాడారు. వైద్యులు దీపిక, గౌతమ్ పాల్గొని 380మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి శీలం సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, యాదాల దాసు, కర్ల స్వాతి, కర్ల రాజు, నన్నెబోయిన తిరుమలరావు పాల్గొన్నారు.

మోగులూరులో..

మోగులూరు(కంచికచర్ల): మూరుమూల గ్రామాల్లో నివసించే పేద ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోందని వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు తెలిపారు. మండలంలోని మోగులూరులో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పెండ్యాల పీహెచ్‌సీ వైద్యురాలు స్రవంతి పాల్గొని గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ మల్లికార్జునరావు మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు వివరించారు. మాజీ సర్పంచి షేక్ హుస్సేన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారతే లక్ష్యంగా జగనన్న పాలన

జమ్మవరం(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఎంపీపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని జమ్మవరంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డులో అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గతంలో చంద్రబాబు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఐదేళ్ల పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఈనెల 19న జరిగే అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు అందరూ తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలం సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, యాదాల దాసు, కర్ల స్వాతి, కర్ల రాజు, నన్నెబోయిన తిరుమలరావు, నాయకులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



పరిటాల(కంచికచర్ల) : మండలంలోని పరిటాల గ్రామంలో ఈవీఎంలు పనిచేసే విధానంపై ఓటర్లకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీఆర్వో ఎస్‌వీ రామారావు మాట్లాడుతూ ఈవీఎంలలో ఓట్లను తారుమారు చేయడానికి ఎటువంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు ఈవీఎంలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈవీఎం, వీవీ ప్యాడ్స్ పని చేసే విధానాన్ని ఓటర్లకు వివరించారు.

దుష్ప్రచారాల్ని తిప్పికొట్టాలి

ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశంలోనే చరిత్ర సృష్టిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కొనియాడారు. మనరాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి అనేక రాష్ట్రాలు ఏపీ వైపు చూస్తూ ఆయా పథకాల అమలును అధ్యయనం చేస్తున్నాయన్నారు. కాని టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన దుష్టచతుష్టయం, పచ్చమీడియా కళ్లలో నిప్పులు పోసుకుంటూ దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్థానిక శ్రీమతి గెంటేల శకుంతలమ్మ(ఎస్‌జీఎస్) కళాశాల ఆడిటోరియంలో మంగళవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయభాను మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువస్తుండటం చూసి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయన్నారు. కాని చంద్రబాబు అండ్‌కో మాత్రం ప్రతిదాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, వాళ్లు చేస్తున్న అసత్య ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని సూచించారు. రెండు మూడునెలల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికలు వైఎస్సార్ సీపీకి అత్యంత ప్రతిష్టాత్మకం అని, ఈ ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా విభాగం ముఖ్యభూమిక పోషించాలని సూచించారు.

అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర పూర్తయి నేటికి 5 ఏళ్లు అయిన సందర్భంగా ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ చైతన్యరెడ్డి, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్, రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు మండవ శ్రీనివాసగౌడ్, ఎంపీపీ మార్కపూడి గాంధీ, కౌన్సిలర్ సామినేని వెంకట కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

అభివృద్ధికి చిరునామాగా జగ్గయ్యపేట

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణంలో కోట్లాది రూపాయలతో పనులు చేపట్టి, అభివృద్ధికి చిరునామాగా మార్చామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. 31వ వార్డులో 150 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్న జెండా స్తూపం నిర్మాణ పనులను పర్యవేక్షించారు. జగ్గయ్యపేట పట్టణ ప్రవేశద్వారం వద్ద సుమారు రూ.35లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఈ స్తూపాన్ని ఈనెల 26న ఆవిష్కరించనున్నట్లు రాఘవేంద్ర చెప్పారు. ఎర్రకాలువ కట్టపై 30, 31వార్డులను కలుపుతూ సుమారు రూ.35లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను, మున్సిపల్ ఇండోర్ స్టేడియం వద్ద ఉన్న స్విమ్మింగ్‌పూల్ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో స్విమ్మింగ్ పూల్‌ను అరకొర పనులతో అసంపూర్తిగా ముగించి హడావిడిగా ప్రారంభించారని తెలిపారు. దీనికి అత్యవసరమైన బోరును ఏర్పాటు చేయలేదన్నారు. బోరుతోపాటు ఇతర పనులు చేపట్టి త్వరలోనే సిమ్మింగ్‌పూల్‌ను పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, కౌన్సిలర్లు కొలగాని రాము, గింజుపల్లి వెంకట్రావు, పందుల రోశయ్య, పార్టీ నాయకులు నంబూరి రవి, గింజుపల్లి కృష్ణ పాల్గొన్నారు.



జెండా దిమ్మెను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్, కౌన్సిలర్లు

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ఆఖ్లారుపాడు(వత్సవాయి) : ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారి హర్షిదాబేగం సూచించారు. గ్రామంలో పలువురు జ్వరాల బారినపడి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడారు. జ్వరాలు తగ్గేవరకు గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించారు. ఈమేరకు వైద్యాధికారి హర్షిదాబేగం, సిబ్బంది మంగళవారం గ్రామంలో పర్యటించి, ఇంటింటికి తిరిగి జ్వరపీడితులు వివరాలు సేకరించారు. రక్తపరీక్షలు చేశారు. జ్వరంతో బాధపడుతున్నవారికి మందులు పంపిణీ చేశారు.

మహా సంకల్పానికి ఐదేళ్లు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్ర లక్షల కుటుంబాలలో వెలుగులు నింపిందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి ఐదేళ్లయిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన కేక్ కట్ చేశారు. ముందుగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకుంటూ ప్రజలకు నేనున్నాని భరోసా కల్పిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాగించిన ప్రజా సంకల్ప పాదయాత్ర ఏళ్లు గడిచినా తెలుగు ప్రజల మదిలో మెదులుతూనే ఉంటుందన్నారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ నాయకుడు చేయని సాహసోపేత పాదయాత్రను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసి తనపేరుతో కొత్త చరిత్రను లిఖించుకున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాసంకల్పయాత్ర, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి చెప్పాడంటే చేస్తాడనేంతగా మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.



నందిగామలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కార్యక్రమంలో వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, చందర్లపాడు జడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, పారుపల్లి హరిబాబు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, కందుల నాగేశ్వరరావు, నల్లమల్లి మురళి, విశ్వనాథపల్లి కృపారావు, యాకుబ్‌అలీ, నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

19న అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

నందిగామ టౌన్: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సామాజిక న్యాయ మహా శిల్పం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం గోడపత్రికను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తులో ఎంతో ప్రతిష్టాత్మకంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ నెల 19న సామాజిక న్యాయ మహా శిల్పం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం ఆవిష్కరణ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని కోరారు. వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, చందర్లపాడు జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు మన్నం దాసు, పిల్లి జయరాజు, వైఎస్ఎన్ ప్రసాద్, గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, పారుపల్లి హరిబాబు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, కందుల నాగేశ్వరరావు, నల్లమల్లి మురళి, విశ్వనాథపల్లి కృపారావు, యాకుబ్ అలీ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నేటి నుంచి మండల స్థాయి పోటీలు

జగ్గయ్యపేట అర్బన్: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం నుంచి మండల స్థాయి పోటీలు ప్రారంభమవుతాయని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ క్రీడా మైదానంలో ఉదయం 10గంటలకు ఈ పోటీలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభిస్తారని వివరించారు. క్రీడాకారులు, అభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా ల్యాంప్ లైటింగ్ వేడుకలు

జగ్గయ్యపేట అర్బన్: మానవసేవకు ప్రతిరూపంగా నిలిచిన ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు నర్సింగ్ విద్యార్థులందరికీ ఆదర్శప్రాయమని నందిగామ, జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రుల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ హరీష్, ప్రభాత్ కంటి ఆస్పత్రి సీనియర్ వైద్యులు ఎస్‌వీ.నరసింహారావు, కె.సత్యనారాయణరావు కొనియాడారు. స్థానిక వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో మంగళవారం ల్యాంప్ లైటింగ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు క్యాపింగ్, ల్యాంప్ లైటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.కళాశాల కరస్పాండెంట్ బుస్సా సరిత, ప్రిన్సిపాల్ బి.సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

నందిగామ: పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని గోదా సమేత శ్రీ కృష్ణమూర్తి స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆధునికీకరణ పనుల పరిశీలన



నందిగామ టౌన్: మున్సిపల్ సాధారణ నిధులు రూ. 22లక్షలతో పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో చేపట్టిన ఆధునీకరణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు శుభకార్యాలు జరుపుకునేందుకు వీలుగా బాబూ జగ్జీవన్‌రాం భవనాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెండు,మూడు రోజుల్లో భవనాన్ని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వివరించారు. కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ కరిముల్లా, యాకుబ్ అలీ పాల్గొన్నారు.

భువనగిరి వెళ్లి పింఛన్ అందజేత



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక ఒకటో సచివాలయం పరిధిలోని కాకానినగర్‌కు చెందిన 82 ఏళ్ల గోవిందరాజుల సీతమ్మ పింఛన్ పొందుతోంది. కొద్దిరోజులుగా అనారోగ్యం కారణంగా సీతమ్మ తెలంగాణ రాష్ట్రం భువనగిరి లో ఉంటున్న తనబిడ్డ ఉంటూ పింఛన్ తీసుకునేందుకు రాలేకపోయింది. దీంతో వెల్ఫేర్ సెక్రటరీ భీమవరపు రవీందర్, వలంటీర్ ఎండీ ఇమ్రాన్‌పాషా మంగళవారం భువనగిరి వెళ్లి సీతమ్మకు పింఛన్ అందజేశారు. పింఛన్ అందజేసేందుకు వచ్చిన సచివాలయ ఉద్యోగులకు సీతమ్మ కృతజ్ఞతలు తెలియజేయగా, సీఎం జగనన్న ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ చేస్తున్న సేవలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.